క్లుప్తంగా

ప్రత్యేక పారిశుధ్య పనులు

జమ్మలమడుగు : పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బీసీ కాలనీ నవాజ్ కట్ట, గూడుమస్తాన్‌వలి దర్గా ఉరుసు ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను మున్సిపాలిటీ సిబ్బందితో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుసు సందర్భంగా వచ్చే భక్తులకు దర్గా ప్రాంతం శుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. అదే విధంగా త్వరలో జరిగే నారాపుర వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కోసం పట్టణంలో పారిశుధ్య పనులను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌చార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

గొడవలకు దిగితే కఠిన చర్యలు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు

రాజుపాళెం : సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి గొడవలకు దిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ పి.తులసీ నాగప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని గోపాయపల్లె, వెల్లాల, కుమ్మరపల్లె గ్రామాల్లో గురువారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఎస్‌ఐ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా చేసి గొడవలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఏదైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సిద్ధయ్య, కానిస్టేబుల్ ఖాజా, పోలీసులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్‌పై అవగాహన సదస్సు



వేదికపై కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీ ఆధ్వర్యంలో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి మాట్లాడుతూ రాయలసీమలోనే ప్రథమంగా అవగాహన సదస్సును తమ కళాశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ నాస్కంతో ఎంఓయూ కుదుర్చుకోవడం గొప్ప విషయమని దీని ద్వారా విద్యార్థులకు ఉద్యోగసాధనకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసోసియేట్ ప్రవీణ్, ఐసీటీ అకాడమి స్టేట్ హెడ్ దినకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి



హామీల పత్రాన్ని చూపిస్తున్న మహమ్మద్ రఫీ

ప్రొద్దుటూరు కల్చరల్ : తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే జిల్లా ఆస్పత్రిని మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిగా చేస్తానని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు అభివృద్ధి చేస్తానని, వాటర్ పార్క్ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. బ్యాటరీ టార్చ్‌లైటు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ప్రగతి విరిసె..

పథకం పేరు	అమ్మ ఒడి	ఆసరా	గృహాల మంజూరు	ఇంటి స్థలాలు	ఆరోగ్యశ్రీ	విద్యాదీవెన
లబ్ధిదారులు	6541	5177	947	1031	1587	2685

ముద్దనూరు మురిసె



ఆకుతోటపల్లెలోని చెరువులోకి చేరిన నీరు

ఉన్న ఊర్లోనే ప్రభుత్వ కార్యాలయాలు వెలిశాయి. దీంతో ప్రజా సమస్యలకు పరిష్కారం దొరికింది. వీధి ముంగిటే సచివాలయం, అటు పక్కనే ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పడ్డాయి. విద్యాలయాలకు కొత్త కళ వచ్చింది. ఆలయాలకు నూతన శోభ చేకూరింది. శిథిలావస్థకు చేరిన భవనాలకు వెలుగొచ్చింది. ఇంటి చెంతనే వైద్యం అందుతోంది. రక్షిత తాగునీరు అందుతోంది. అందమైన రోడ్లు.. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. వెరసి ప్రగతి పట్టాలెక్కింది. సంక్షేమం వెల్లివిరిసింది. దీంతో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారు.

- రూ.కోట్లతో అభివృద్ధి పనులు
- విరివిగా సంక్షేమ పథకాలు
- సంతోషంగా ప్రజలు

ముద్దనూరు : మండలంలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు నిండగా, ప్రగతి పండుగ లాగా సాగింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. సంక్షేమ పథకాలకు విరివిగా నిధులు మంజూరు చేసి, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో మండలం అభివృద్ధి పథంలో పయనించగా, ప్రజల ఆర్థిక కష్టాలు తీరాయి.

సిమెంటు రోడ్ల నిర్మాణం

ఒకప్పటి సమితి కేంద్రం, ప్రస్తుత మండల, మేజర్ పంచాయతీ కేంద్రమైన ముద్దనూరులో ప్రతి వీధిలో సుమారు రూ.5 కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్లు నిర్మించారు. వివిధ పథకాల ద్వారా గ్రామాల్లో కూడా నూతనంగా సిమెంటు రోడ్లు నిర్మించారు. దీంతో ప్రజలకు మంచి రహదారుల సౌకర్యం కలిగింది.

విద్యుత్ వెలుగులు

ముద్దనూరు రైల్వేస్టేషన్ నూతన రహదారిలో రూ.7 లక్షల వ్యయంతో యల్‌ఈడీ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళలో ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంది.

రైతు భరోసా కేంద్రాలు

ముద్దనూరులో సుమారు రూ.60 లక్షల వ్యయంతో డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చింది. ఈ ల్యాబ్ ద్వారా విత్తనాలు, ఎరువుల నాణ్యత పరీక్షలతోపాటు రైతులకు భూసార పరీక్షలు అందుబాటులో వున్నాయి. మండలంలో మొత్తం 12 రైతు భరోసా కేంద్రాలు నిర్మించారు. వీటి ద్వారా ప్రతి వ్యవసాయ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు నివారణ మందులతోపాటు ఈ క్రాప్ బుకింగ్, బీమా సేవలు, రాయితీతో అందించే యంత్రపరికరాలు తదితర మెరుగైన సేవలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి.

చెరువులకు ఎత్తిపోతల పథకం

గండికోట జలాశయం నుంచి గాలేరు-నగరి కాలువ ద్వారా ఉప్పలూరు గ్రామ సమీపంలో ఎత్తిపోతల పథక నిర్మాణం పూర్తి చేశారు. సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఉప్పలూరు పరసర ప్రాంతాల్లోని 6 చెరువులకు సాగు నీరందించడం లక్ష్యం. ఈ ప్రాంతంలో వున్న చీనీ, కూరగాయల సాగుకు రైతులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకారి.

గ్రామ సచివాలయాలు

మండలంలో మొత్తం 12 సచివాలయాలు, 11 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు మంజూరయ్యాయి. వీటితో గ్రామస్థాయిలో స్థానికంగా ప్రజలకు సంక్షేమ పథకాల సమాచారం అందుబాటులోకి వచ్చింది. సచివాలయ వలంటీర్ల ద్వారా ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దకే అవ్వాతాతలకు పింఛను అందజేస్తున్నారు. గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌ల ద్వారా గర్భిణులకు సకాలంలో వైద్యం, టీకాల సరఫరా మెరుగైన వైద్య సలహాలు అందున్నాయి. ఈ క్లినిక్‌లలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు.

సంక్షేమ పథకాల వెల్లువ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నవరత్నాల ద్వారా ప్రజలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టింది. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, ఇంటి స్థలాలు, గృహాల మంజూరు, విద్యాదీవెన, ఆరోగ్య శ్రీ ఇలా ఎన్నో పథకాలు అమలు చేసింది. తద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరింది. ఇటు సంక్షేమ పథకాలు, అటు అభివృద్ధి పనులు చెంతకు చేరడంతో స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



ముద్దనూరులో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనం



ఉప్పలూరు గ్రామ సచివాలయ భవనం



ముద్దనూరు వెంకటరెడ్డి కాలనీలో నిర్మించిన సిమెంటు రోడ్డు



బొందలకుంట విలేజ్ హెల్త్ క్లినిక్

రక్షిత తాగునీటి కేంద్రాలు



ముద్దనూరు రక్షిత తాగునీటి పథకం

మండల, పంచాయతీ, డిస్ట్రిక్ మినరల్ ఫండ్ పథకాల ద్వారా రక్షిత తాగునీటి సరఫరాకు సుమారు రూ.25 లక్షల వ్యయంతో ముద్దనూరులో 4 ప్రాంతాల్లో రక్షిత తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక ప్రజలకు సురక్షిత తాగునీరు అందుతోంది.

వైఎస్సార్ జలకళతో ఉచిత బోర్లు



బొందలకుంటలో ఏర్పాటు చేసిన బోరు

అన్నదాతలకు వైఎస్సార్ జలకళ పథకం కింద ఉచితంగా 41 మంది రైతులకు వ్యవసాయ బోర్లు వేశారు. ఈ పథకం ద్వారా ఉచితంగా బోరు, మోటర్, పైపులు అందిస్తున్నారు. దీంతో రైతులు తమ పొలాల్లో ఉచితంగా బోర్లు వేయించుకుని సాగు చేస్తున్నారు.



ముద్దనూరు రైల్వేస్టేషన్ రోడ్డులో ఎల్‌ఈడీ సెంట్రల్ లైటింగ్

వైఎస్సార్‌సీపీ గెలిస్తే పథకాలు కొనసాగింపు



మైలవరం మండలం కర్మలవారిపల్లెలో రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ కొనసాగాలంటే.. ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మైలవరం మండలంలోని కర్మలవారిపల్లె గ్రామంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వస్తే ఈ పథకాలన్నీ రద్దు చేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను వైఎస్సార్‌సీపీ 'ఫ్యాన్' గుర్తుపై వేసి దీవించాలని కోరారు. కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం 10వ వార్డులోని దొండపాడు రస్తా, 20వ వార్డులోని రాణీవనంలో జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప ప్రముఖ డాక్టర్ నూర్జహాన్, 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్‌ఆలీ, 10వ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎర్రగుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

నేడు 20వ వార్డులో..

జమ్మలమడుగు : పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి శుక్రవారం 20వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఉదయం పలగాడీ వీధి నుంచి ఈ ప్రచారం ప్రారంభం అవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

సంక్షేమ పాలనను ఆదరించండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆదరించి, ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండల పరిధి పెద్దశెట్టిపల్లె గ్రామ పంచాయతీలోని నరసింహాపురంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి విజయ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బండిఆత్మకూరు సుధాకర్‌రెడ్డి, కొత్తపేట రాజారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, మండెద్దుల శ్రీనివాసులరెడ్డి, మురళీనాథరెడ్డితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాకిరేణిపల్లెలో..

ప్రొద్దుటూరు మండల పరిధిలోని కాకిరేణిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీని ఆదరించాలని, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు రామ్మోహన్‌రెడ్డితోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



నరసింహాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

29వ వార్డులో..

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటా తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జయలక్ష్మి, వార్డు ఇన్‌చార్జి బాల, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, తొగటవీరక్షత్రి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నాగలక్ష్మి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాచమల్లు రాఘవేంద్రారెడ్డి

ప్రొద్దుటూరు దాహార్తి తీరింది..!

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- రోజూ సరఫరా అవుతున్న నీరు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు పట్టణ దాహార్తి తీరింది. గతంలో వేసవితోపాటు మిగతా కాలాల్లో సైతం తాగునీటి కొరత వేధిస్తుండేది. ఇలాంటి పరిస్థితుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. ప్రస్తుతం రోజూ పగటి పూట తాగునీరు సరఫరా అవుతోంది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏటా నీటికి కరువే

జిల్లాలో కడప తర్వాత పెద్ద పట్టణంగా ఉన్న ప్రొద్దుటూరు పట్టణం పెన్నానది ఒడ్డునే ఉంది. పట్టణంలో దాదాపు 2 లక్షల జనాభా ఉంది. ఎగువ ప్రాంతంలో మైలవరం జలాశయం నిర్మించడంతో భారీ వర్షాలు వచ్చినప్పుడు మినహా నది ప్రవహించే పరిస్థితి లేదు. మున్సిపల్ అధికారులు పెన్నానది పరివాహక ప్రాంతాల్లో బోర్లు వేసి నీటిని సరఫరా చేసేవారు. ప్రతి ఏడాది వేసవిలో మాత్రం మున్సిపల్ అధికారులు, స్థానిక పాలకులు జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా విన్నవించుకోవడం, ఆయన అంతో ఇంతో నీటి విడుదలకు అనుమతి ఇవ్వడం జరుగుతుండేది. ఈ నీటిని మైలవరం గేట్ల ద్వారా కాకుండా మైలవరం దక్షిణ కాలువ ద్వారా విడుదల చేయించుకుని మార్గం మధ్యలోని సిరిగేపల్లె చెరువుకు నింపి అక్కడి నుంచి పెన్నానదికి తీసుకొచ్చేవారు. ఇందు కోసం ప్రత్యేకంగా పోలీసు బలగాలను ఏర్పాటు చేసేవారు. 0.03 టీఎంసీల నీటిని విడుదల చేయించేవారు. నీటి విడుదల కోసం ప్రతి ఏడాది కొన్ని లక్షల రూపాయలు మున్సిపాలిటీ ఖర్చు పెట్టేది. చాలా ఏళ్లుగా పాలకులు ఇలా నీరు తెచ్చుకున్నారే కానీ శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోయారు.



రామేశ్వరం హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నీటి శుద్ధి ప్లాంట్

అమృత్ పథకం ద్వారా..

ప్రొద్దుటూరు పట్టణ ప్రజలకు తాగునీటిని అందించేందుకు గాను 2016లో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకాన్ని మంజూరు చేసింది. ఈ నిర్మాణంపై గత పాలకులు దృష్టి సారించకపోవడంతో పథకం పనులు ప్రారంభం కాలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులపై దృష్టి సారించింది. ఈ పథకానికి సంబంధించి మైలవరం రిజర్వాయర్‌లో 0.41 టీఎంసీల నీటిని కేటాయించారు. మైలవరం డ్యాం నుంచి నిర్మించిన 30 కిలోమీటర్ల పైపులైన్ ద్వారా ప్రొద్దుటూరుకు నీరు సరఫరా అవుతోంది. రూ.151.38 కోట్ల అంచనా వ్యయంతో ఈ పథకం మంజూరైంది. మెగా కంపెనీ ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయించారు. ఈ నిధుల్లో ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వాటా 60.38 శాతం ప్రకారం రూ.82.10 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 11.24 శాతం ప్రకారం రూ.15.29 కోట్లు, కేంద్ర ప్రభుత్వం వాటా ప్రకారం 28.37 శాతం ప్రకారం రూ.38.58 కోట్లు చెల్లించారు. మొత్తం రూ.135.97 కోట్లు చెల్లించారు. పూర్తయిన ఈ నీటి పథకాన్ని గతేడాది జూలై 20వ తేదీన ప్రారంభించారు.

పథకం వివరాలు	
తాగునీటి పథకం పేరు	అమృత్ స్కీం రూ.కోట్లలో
ప్రాజెక్టు అంచనా వ్యయం	151.38
నిర్మాణ వ్యయం	135.97
మున్సిపల్ వాటా	82.10
రాష్ట్ర ప్రభుత్వ వాటా	15.29
కేంద్ర ప్రభుత్వ వాటా	38.58

నీటి సమస్యపై అడిగేవారే లేరు

ప్రస్తుతం మండు వేసవి ఉన్నా ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో మాత్రం నీటి సమస్య ఉందని చెప్పేవారే లేరు. గతంలో నీటి సమస్యపై మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా పుస్తకం ఏర్పాటు చేసి ఫిర్యాదులు అందులో రాసేవారు. వివిధ బోర్ల ద్వారా రోజు మార్చి రోజు నీరు అందించే పరిస్థితి ఉండేది. గతంలో అర్ధరాత్రి, అపరాత్రి నీరు విడుదల చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి ప్రజలు నీటి సమస్యపై ఖాళీ బిందెలతో ఆందోళన చేసే పరిస్థితి ఉండేది. శ్రీనివాసనగర్, స్వరాజ్య నగర్, సంజీవనగర్, హనుమాన్ నగర్ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించేవారు. అయితే ఈ ఏడాది జనవరి 11వ తేదీ నుంచి పట్టణ పరిధిలోని 41 వార్డులకు రోజూ నీరు సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మనిషికి రోజు 120 లీటర్ల నీటిని 13 వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ టీబీ కాంప్లెక్స్, పాత మార్కెట్, అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, రామేశ్వరం, బొల్లవరం, ఆర్ట్స్ కాలేజి, సంజీవనగర్, మోడంపల్లె, మౌలానా ఆజాద్ వీధి, భారత్ హాల్ ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయి. మైలవరం నుంచి సరఫరా అయ్యే నీటిని శుద్ధి చేసేందుకు రామేశ్వరం హెడ్ వాటర్ వర్క్స్ వద్ద భారీ నిర్మాణాలు చేపట్టారు. ప్రత్యేక రసాయన మిశ్రమంతో నీటిని శుద్ధి చేసి విడుదల చేస్తున్నారు.



నీటిని శుద్ధి చేస్తున్న దృశ్యం



అమృత్ స్కీంలో భాగంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు

క్లుప్తంగా

మే 5న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



శిక్షణ ఇస్తున్న అబ్జర్వర్ భానుదాస్ పాల్వే

మైదుకూరు : మే 5వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించనున్నట్టు మైదుకూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చంద్ర మోహన్ తెలిపారు. గురువారం మైదుకూరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,335 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. వీరి కోసం మైదుకూరు జెడ్పీ హైస్కూల్‌లో 6 పోలింగ్ కేంద్రాలు, బి.మఠం లో 6, దువ్వూరులో 1, చాపాడులో 4, ఖాజీపేటలో 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పీఓ, ఏపీఓలకు శిక్షణ

మైదుకూరు నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు గురువారం శిక్షణ ఇచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవ రణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే ఈవీఎంల విని యోగం, ఓటింగ్ విధానం, హోం ఓటింగ్‌లపై వారికి డిజిటల్ విధానంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి చంద్ర మోహన్, సహాయ రిటర్నింగ్ అధికారి నరేంద్ర నాథ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి



హామీల పత్రాన్ని చూపిస్తున్న మహమ్మద్ రఫీ

ప్రొద్దుటూరు కల్చరల్ : తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే జిల్లా ఆస్పత్రిని మల్టీస్పెషాలిటీ ఆస్ప త్రిగా చేసి ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు అభి వృద్ధి చేస్తానని, వాటర్ పార్క్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాటరీ టార్చ్‌లైటు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

శ్రీనివాసాపురం వరకు నూతనంగా వేసిన తారురోడ్డు



ఖాజీపేట ప్రగతికి బాట

పల్లెలు ప్రగతికి మల్లెలుగా మారాయి. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమైంది. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా అన్ని సౌకర్యాలు సమకూరుతున్నాయి. నాడు వెలవెలబోయిన గ్రామాలు.. నేడు కళకళలాడుతున్నాయి. ఈ ఐదేళ్లలో రహదారులకు మహర్దశ పట్టుకుంది. నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందుతోంది. సర్కార్ బడులకు కొత్త వెలుగు వచ్చింది. విలువలతో కూడిన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం విద్యార్థులు అందుతోంది. వెరసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు విద్యార్థులు. పల్లె ముంగిటే హెల్త్ క్లినిక్‌లు వెలిశాయి. ఆ పక్కనే అన్నదాతను ఆదుకునేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇలా సకల సౌకర్యాలతో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయి.

- నాడు వెలవెల.. నేడు కళకళ
- అభివృద్ధి పథంలో ఖాజీపేట మండలం
- నూతన రహదారులతో కొత్తకళ
- అన్నదాతకు అండగా రైతు భరోసా కేంద్రాలు
- ప్రభుత్వాసుపత్రులకు మహర్దశ

ఖాజీపేట : ఖాజీపేట మండలంలో 21 గ్రామ పంచా యితీలు ఉన్నాయి అందులో 18 గ్రామ సచివాల యాలు ఏర్పాటు చేశారు. 18 రైతు భరోసా కేం ద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్లు నిర్మించారు. గతంలో పనుల నిమిత్తం మండల కేంద్రాల చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేసేవారు. నేడు స్థానికంగానే అన్ని సేవలు అందుబాటులోకి రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.

సబ్‌స్టేషన్ ఏర్పాటు



కూనవారిపల్లె సబ్‌స్టేషన్

కూనవారిపల్లె పంచాయితీ పరిధిలోని కరెంట్ కోత లతో పాటు సరఫరాలో అప్ అండ్ డౌన్ కారణంగా వ్యవసాయ మోటర్లు కాలిపోయి రైతులు ఇబ్బం దులు పడేవారు. గ్రామంలో కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో అన్నదాతలకు, స్థానికులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్ అందుతోంది.

నాడు- నేడుతో కొత్త వెలుగు

మండలంలోని జెడ్పీ, ప్రాథమిక పాఠశాలలు కొత్త శోభతో వెలిగిపోతున్నాయి. నాడు- నేడు ద్వారా మొదటి విడతలో 18 పాఠశాలలను, రెండవ విడతలో 30 స్కూల్స్‌ను ఎంపిక చేశారు. రూ.3 కోట్లు ఖర్చు చేసి పాఠశాలలకు రూపురేఖలను మార్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. కార్పొరేట్ పాఠశాల లకు ధీటుగా సర్కార్ బడులు నిలబడ్డాయి.

పంటనష్ట పరిహారం

మండలవ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా పంట నష్టపరిహారం చెల్లించారు. ఐదేళ్లలో దెబ్బ తిన్న పంటలకు సుమారు రూ.25 కోట్ల పరిహారం లభించింది. గతంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరి హారం కోసం అన్నదాతలు ఎదురు చూసేవారు. నేడు ఆ పరిస్థితి మారింది. నేడు ఏ సీజన్‌లో పరి హారం ఆ సీజన్ ముగిసేలోపే అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన రహదారులతో ప్రత్యేక శోభ

మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన రహదారులు నిర్మించారు. బి.కొత్తపల్లె నుంచి శ్రీనివాసాపురం వరకు సుమారు రూ.63 లక్షలతో కొత్త బీటీ రోడ్డు ఏర్పాటు చేశారు. రోడ్డు నిర్మాణం ఇక్కడి ప్రజలకు కళగా ఉండేది. నేడు సాకారం కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుంకేశుల నుంచి తుడుమలదిన్నె మీదుగా మిడు తూరుకు నూతన రహదారి ఏర్పాటు చేశారు. అలాగే మైదుకూరు నుంచి బి.కొత్తపల్లె, ముత్తు లూరు పాడు మీదుగా సుమారు రూ.3.40 కోట్లతో కొత్త రహదారి పనులు కొనసాగుతు న్నాయి. పత్తూరు జాతీయ రహదారి నుంచి నాగ పట్నంకు కొత్త రహదారి, పుల్లూరు హరిజవాడ నుంచి నాగనాథేశ్వర స్వామి కొండ వరకూ కొత్త రహదారి ఏర్పాటు చేశారు. కొండపైకి వెళ్లేందుకు సుమారు రూ.60 లక్షలతో సీసీరోడ్డు నిర్మించారు. ఇవేకాక మండలంలోని చాలా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు.

ప్రభుత్వాసుపత్రులకు కొత్త కళ

మండలంలో రెండు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాలు ఉన్నాయి. ఒకటి ఖాజీపేటలో.. రెండవది మిడు తూరులో ఉంది. అయితే ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది, రోగులు అవస్థలు పడేవారు. నేడు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయించి.. ఆస్పత్రి రూపురేఖలు మార్చేశారు. అలాగే అన్ని వసతులు కల్పించారు. నాణ్యమైన వైద్యం అందడంతో రోగుల సంఖ్య కూడా పెరిగింది. ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాసు పత్రుల్లో వైద్యం అందుతోంది. ఇలా అన్ని రంగాల్లో పట్టణాలు, పల్లెల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.



కొత్తపేట గ్రామ సచివాలయం



చెమ్ముళ్లపల్లె రైతు భరోసా కేంద్రం



చెమ్ముళ్లపల్లె వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ సెంటర్



కొత్త హంగులతో ఏపీ మోడల్ స్కూల్



పుల్లూరు గ్రామ సచివాలయం

వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే పథకాలు కొనసాగింపు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకా లన్నీ కొనసాగాలంటే.. ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మైలవరం మండలంలోని కర్మలవారిపల్లె గ్రామంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వస్తే ఈ పథకాలన్నీ రద్దు చేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను వైఎస్సార్‌సీపీ ×ఫ్యాన్× గుర్తుపై వేసి దీవించాలని కోరారు. కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం 10వ వార్డులోని దొండపాడు రస్తా, 20వ వార్డులోని రాణీవనంలో జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియా రెడ్డి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప ప్రముఖ డాక్టర్ నూర్జహాన్, 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్‌ఆలీ, 10వ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆదరించండి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు : రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. గురువారం మండలంలోని గుడిపాడు గ్రామంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదే ళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధిని పరు గులు పెట్టించామన్నారు. దువ్వూరు మండలం లోని ప్రతి సచివాలయం పరిధిలోని కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వైఎ స్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా గ్రామాల్లో 40 రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించామన్నారు. అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, విద్యాదీవెన, చేయూత, వసతి దీవెన వంటి పథకాల ద్వారా మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేసి వారి సంక్షే మానికి కృషి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఎంపీపీ కానాల జయచం ద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఓబుళ కొండారెడ్డి, బి.మఠం జెడ్పీటీసీ రామగోవిం దరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుడిపాడు బాబు, ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఎం పీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ మహ బూబ్ షరీఫ్, స్థానిక నాయకులు తుమ్మల కొండా రెడ్డి, గోపిరెడ్డి ఓబుళరెడ్డి, తుమ్మల చిన్న, మస్తాన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

మండలంలోని జిల్లెల గ్రామంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి శుక్రవారం ఉదయం 6 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

మైదుకూరు : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమం త్రిని చేసుకునేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపిం చాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరుడు వైఎస్ మధుర్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన మున్సిపాలిటీలోని ఒకటో వార్డు పరిధి కేశలిం గాయపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాలను సుసంపన్నం చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డిని ఎంపీగా, శెట్టిపల్లె రఘురామి రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు.వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి ఏసీకే రమణ, పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, కోఆప్షన్ సభ్యుడు ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య, అమరనాథ్‌రెడ్డి, భూమిరెడ్డి సుబ్బరాయుడు, భూమిరెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.



దువ్వూరు : గుడిపాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మా మామయ్యను, వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించండి

తమ మామయ్య శెట్టిపల్లె రఘురామిరెడ్డిని ఎమ్మె ల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా గెలిపిం చాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కోడళ్లు కవితా రెడ్డి, విష్ణు ప్రియారెడ్డి గురువారం పట్టణంలోని 5 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ఆయన అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కార్య క్రమంలో వార్డు ఇన్‌చార్జి జమాల్ బాషా, కోఆప్షన్ సభ్యులు ట్రాక్టర్ గౌస్, షేక్ జిగిని, ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగి రి, నాయకులు కేపీ లింగన్న, భరత్ కుమార్ రెడ్డి, షౌకత్, గౌస్, గౌస్ పీర్, నాయబ్ రసూల్, ముజాఫర్, కిరణ్మయి, కౌన్సిలర్లు వెంకటసుబ్బన్న, ఇందిరా రమణి, షాషా పాల్గొన్నారు.

జగనన్నను ఆదరించండి

చాపాడు: జగనన్నను మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కుమారుడు, మైదుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమ న్వయకర్త నాగిరెడ్డి కోరారు. మండలంలోని రాజువారిపేట, కొత్త రాజువారిపేట, ఎస్సీ, ఎస్టీ దళితవాడల్లో గురువారం వైఎస్సార్‌సీపీ నాయ కులు రామసుబ్బారెడ్డి, జయసుబ్బారెడ్డి, వెన్నపూస సాయిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథ కాలు అందాయని, మళ్లీ సీఎంగా జగన్ ఉంటేనే పథకాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, నాయకులు నాగదస్తగిరిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జయరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, పల్లవోలు రమణయ్య పాల్గొన్నారు.

బి. మఠం మండలంలో

బ్రహ్మంగారిమఠం: మండలంలోని నరసన్నపల్లెలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే తనయుడు ఎస్.అ శోక్‌రెడ్డి (బాబ్జీ) జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యా దవ్, సింగల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తారని ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



మైదుకూరు : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మధుర్‌రెడ్డి



చాపాడు: రాజువారిపేటలో ప్రచారం చేస్తున్న శెట్టిపల్లె నాగిరెడ్డి



మైదుకూరు : ప్రచారం చేస్తున్న శెట్టిపల్లె కవితారెడ్డి, శెట్టిపల్లె విష్ణు ప్రియారెడ్డి

పేదరిక నిర్మూలనే సీఎం జగన్ లక్ష్యం



గోపవరం: శ్రీనివాసపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలు అర్బన్ : బోవిళ్లవారిపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి

గోపవరం :పేదరిక నిర్మూలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీలోని శ్రీనివాసపురం, బీసీకాలనీలలో బద్వేలు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి 59 నెలల పాలనలో అందించిన సం క్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. మరోసారి తిరిగి సంక్షేమ పథ కాలు కొనసాగాలన్నా, వలంటరీ వ్యవస్థను తిరిగి తీసుకురావాలన్నా జగనన్నను మరోసారి ఆశీర్వ దించి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ప్రజలంద రిపై ఉందన్నారు. బద్వేలు నియోజకవర్గంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన గోపవరంలో సెంచరీ పానెల్స్ పరిశ్రమను ఏర్పాటు చేసి నిరు ద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాక మండల రూపురేఖలు మారాయన్నారు. కార్యక వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటల క్షుమ్మ, ఎంపీటీసీ సరస్వతి, మార్కెట్‌యార్డు డైరె క్టర్ వెంకటసుబ్బారెడ్డి, మల్లెంకొండ చైర్మన్ గోవిం దరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, పార్టీ నాయ కులు కె.సుధాకర్‌రెడ్డి, రవీంద్ర, హరికృష్ణారెడ్డి, కె.వెంకటేశ్వర్‌రెడ్డి, పుల్లయ్యనాయుడు, సుబ్బారెడ్డి (ఎస్‌పీ), మల్లేష్, చెంచిరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు నమ్మి మోసపోవద్దు

బద్వేలు అర్బన్ :అధికారం కోసం చంద్రబాబు ఇస్తున్న బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో గల బోవిళ్లవారిపల్లెలో గురువారం ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయడం చంద్ర బాబు నైజమని, మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుం దర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా శ్రీరాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, నాయకులు వీరనారాయణరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, మురళి, భూమిరెడ్డి శివారెడ్డి, నాగేశ్వర్‌రావు, వీరారెడ్డి, సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, రజనీ, రామచంద్రారెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొ న్నారు.

పేదరికాన్ని నిర్మూలించేలా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన 2024 ఎన్నికల మేనిఫెస్టో పేదరికాన్ని సంపూర్ణంగా నిర్మూలించేలా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కొని యాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని విద్యానగర్, రిక్షాకాలనీలలో ప్రజాదీవెన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయం జగనన్న ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారని తెలి పారు. అందుకే సీఎం విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగన న్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. మున్సిపల్ వైస్‌చై ర్మన్ గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు బుర్రిరా జాయాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు మౌలాలి, సంటెయ్యయాదవ్, రమణారెడ్డి, సుధా కర్, శివరామక్రిష్ణయ్య, జయరామ్‌యాదవ్, నాగట బుల్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



కాశినాయన : ఉప్పలూరులో ప్రచారం నిర్వహిస్తున్న విశ్వనాథరెడ్డి

కాశినాయన :పేదల సంక్షేమం, అభివృద్ధి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉప్పలూరులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కు తుందన్నారు. కాశినాయన మండలంతో పాటు బద్వేలు నియోజకవర్గంలో వేల కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. మండలంలోని పలు చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పనులు మంజూరు చేశారన్నారు. చంద్రబాబు చెప్పే మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట ర్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను ఆదరించి జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి గెలి పించుకోవాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మూలపల్లె, నర సన్నపల్లె, మిద్దెల గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభు త్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. మేలు చేసిన జగనన్న ప్రభు త్వాన్ని తిరిగి కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకో వాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, స్థానిక సర్పంచ్ వెంకట రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాలనారాయ ణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, బాలయ్య, గురయ్య, అంజి, మహబూబ్‌బాష, వెంకటనారాయణ, నాగే శ్వర్‌రావు పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వృద్ధుడిని అభ్యర్థిస్తున్న ఆదిత్యారెడ్డి, రమణారెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరికలు

కలసపాడు : మండలంలోని మహానందిపల్లెలో గురువారం స్థానిక సర్పంచ్ దేవసాని శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి సమక్షం లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాలు చేరాయి. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్‌కన్వీ నర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణా రెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్, దేవసాని శ్రీని వాసులరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, థామస్, సింగరయ్య, పులివీరారెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలోని పుల్లారెడ్డిపల్లెలో గురువారం మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు టి.నారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో 15 కుటుం బాలు చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు దేవసాని శ్రీనివాసులరెడ్డి, ఎ.వి.భాస్కర్‌రెడ్డి, సింగ రయ్య, సురేష్, వీరనారాయణ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం: మండలంలోని చెంచయ్యగారి పల్లెకు చెందిన బాలు యాదవ్, ఎర్రంపల్లెకు చెం దిన చెంచు నాగేంద్రయాదవ్, రాజుయాదవ్, నరేష్ యాదవ్ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారా యణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకు మార్‌యాదవ్ పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : మండల పరిధిలోని వనంపుల పంచాయతీలోని బాలాయపల్లె ఎస్సీకాలనీకి చెం దిన మాజీ ఎంపీటీసీ ఏసురత్నంతో పాటు 10 కుటుంబాలు గురువారం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మరోసారి బద్వేలు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్య క్రమంలో కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, రూరల్ నాయ కులు శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.